తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 12 - 08 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..
# గర్భిణీలకు పోషకాహారం పంపిణీ





**ప్రజావారధి/శాలిగౌరారం**

శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం ఆధ్వర్యంలో గర్భిణీలకు పోషకాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురజాల గ్రామానికి చెందిన దాతలు చామల లతారెడ్డిరామచంద్రారెడ్డి దంపతుల సహకారంతో ఈ పోషకాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమాజంలో అవసరమైన వారికి సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గర్భిణీల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ పోషకాహారం అందించిన లయన్స్ క్లబ్ సభ్యులు, దాతలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్, డీసీ మెంబర్ బుడిగె శ్రీనివాసులు, జోన్ చైర్మన్ డెంకల సత్యనారాయణ, రెండవ ఉపాధ్యక్షుడు వడ్లకొండ భిక్షం, దునక వెంకన్న, మండల వైద్యాధికారి డాక్టర్ శిల్ప, సూపర్‌వైజర్ మరియమ్మ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# భవిత కేంద్రం విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక ప్రతిభా పోటీలు




**ప్రజావారధి/శాలిగౌరారం**

శాలిగౌరారం మండల భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల కోసం మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలోని ప్రతిభను చాటుకున్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర పోటీల ద్వారా వారి ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యమని శాలిగౌరారం మండల విద్యాధికారి మందుల సైదులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట మల్లయ్య, శాలిలింగోటం హెచ్‌ఎం ముషం సుభాష్, శాలిగౌరారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నవత, ప్రత్యేక ఉపాధ్యాయురాలు వారావతి మురారి, శాలిగౌరారం భవిత కేంద్రం ఐఈఆర్‌పిలు భిక్షం, గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం
# గ్రామస్తులకు ప్రాణసంకటం

### ఇటుకులపహాడ్‌లో విద్యుత్ సమస్యలతో ప్రజల ఇబ్బందులు

ప్రజావారధి/శాలిగౌరారం

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధుల్లోని స్తంభాలకు ఉన్న కరెంటు వైర్లు లూజుగా మారి కిందుగా వేళాడుతున్నాయి. దీంతో రైతులు ట్రాక్టర్లు, ఆటోలతో బజార్ల గుండా వెళ్లేటప్పుడు వైర్లు తగిలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. విద్యుత్ తీగలు కిందకి వేళాడుతుండటంతో ఈదురుగాలులు వీచినప్పుడు తీగలు ఒకదానికొకటి అల్లుకొని విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మోటార్లు, ఇళ్లలోని టీవీలు, ఫ్యాన్లు ఇతరత్రా పరికరాలు కాలిపోతున్నాయని, దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డుకు మధ్యలోనే కరెంటు స్తంభం ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగు



తుందన్నారు. వారానికి ఒకట్రెండు రోజులు కరెంటు సరఫరాలో అంతరాయమేర్పడుతుందని చెబుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయితే విడిభాగాలను సైతం గ్రామపంచాయతీ నిధుల నుండే తెప్పించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కనీసం రిపేర్లు కూడా చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే లూజు విద్యుత్ వైర్లను సరిచేయాలని, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లూజు వైర్లను సరిచేయాలి

**ఇంద్రకంటి సుమలతశ్రీనివాస్, సర్పంచ్**



గ్రామంలో కిందుగా వేళాడుతూ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లూజు వైర్లను వెంటనే సరి చేయాలి. లూజు వైర్లతో ప్రమాదాలు జరిగి ఇళ్లలో వస్తువులు కాలిపోయి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. లూజు వైర్లను సరి చేయాలని, నూతన విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరగకుండా వెంటనే విద్యుత్ అధికారులు సమస్యలను పరిష్కరించాలి.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
బుధవారం



# శాలిగౌరారం ఎస్ఐని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ పి.బాబును ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని, నాయకుల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోడ సునీల్ మాదిగ, ఇంచార్జులు కారుపాటి అంబేద్కర్, మాచర్ల ప్రతాప్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ అరుణ్, బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బోడ రాజు, నాయకులు రాచకొండ గణేష్, సతీష్, కృష్ణ, వేముల శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రజావారధి/మోత్కూరు

ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం యాదాద్రి జిల్లా అధ్యక్షులు బీసు భాష కోరారు. మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించి అవసరమైన సమాచారం పౌరులు తెలుసుకునేలా సమాచార హక్కు చట్టం--2005 కల్పించిందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసుకునే విధానం, అడిగిన సమాచారం ఎన్ని రోజుల్లో ఇవ్వాలి, సమాచారం ఇవ్వని పక్షంలో సంబంధిత అధికారిపై ఎవరికి ఫిర్యాదు చేయాలన్న తదితర సమాచారం తో బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారని చెప్పారు. నోముల వెంకన్న, లోడి రవి కుమార్ ఆయన వెంట ఉన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
12 - 08 - 2026

# భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి



ప్రజావారధి/మోత్కూరు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలు కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిఫెన్స్ వినియోదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరశు రాములు కోరారు. మంగళవారం మోత్కూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు లభించా యన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం తోనే ప్రపంచ దేశాల్లో భారత్ ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందిందన్నారు. భారత ప్రభుత్వం అంబేద్కర్ ను గౌరవించేలా కరెన్సీ నోట్లపై ఆయన ఫోటో ముద్రించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై దశల వారీగా కార్యాచరణ చేపడతామని, సంతకాల సేకరణ చేపట్టి రాష్ట్రపతి, ప్రధాని, ఆర్బీఐ గవర్నర్ లకు వినతిపత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మోత్కూర్ మండల అధ్యక్షుడు కూరెళ్ల సైదులు, మండల ఇన్చార్జి పల్లె నవీన్, విద్యార్థి రాజకీయాల పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, మల్లెబోయిన అంజయ్య, పల్లపు సమ్మయ్య, గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు రుద్రపెల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## ధరల నియంత్రణలో..
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ప్రజావారధి/మోత్కూరు

రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో మంగళవారం సీపీఎం గ్రామశాఖ సమావేశం ఎన్నం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా చిదిగిపోతున్నాయని, కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, వంట నూనెలు లాంటి ధరలు భారీగా పెరుగుతుండటంతో చిరుద్యోగులు, అసంఘటితరంగ కార్మికులు అప్పులపాలవుతున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఇతర సేవల ఖర్చులు కూడా భారీగా పెరగడంతో ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధానాలను అమలు చేస్తూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల రమేష్, ఉపసర్పంచ్ పానుగుల లక్ష్మి, మెండు శేఖర్ రెడ్డి, ఎన్నం కలమ్మ , నారబోయిన వెంకటమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
12 - 08 - 2026

# హైస్కూల్‌లో ఆటల పోటీలు



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు అరవింద రాయుడు ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధారుడ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థి జీవితంలో చదువు తో పాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాల న్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వెంకటరమణ, ఉపాధ్యాయులు అంజయ్య, రాంప్రసాద్, వెంకటయ్య, రవీందర్, లలిత కుమారి, మంజుల, రవికుమార్, విమలమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి

ప్రజావారధి/మోత్కూరు

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని దత్తప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరి అన్నారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో హరితహారంలో భాగంగా మంగళవారం ఊరకుంట చెరువు కట్ట వెంట ఈత, ఖర్జూర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్ట వెంట ఈత, ఖర్జూర వనం పెంచేందుకు గాను 500 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. మొక్కలను పెంచి వనాలుగా మారితే గీత కార్మికులకు మంచి ఉపాధి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాల మనుగడ కోసం చెట్లే జీవనాధారమని, అందుకు తమవంతుగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు వంగూరు శ్రీకాంత్, పంచాయతీ



కార్యదర్శి యాదగిరి, గౌడ సంఘం అధ్యక్షుడు గుండు నరేష్, గనగాని లక్ష్మయ్య, గుండు యాదయ్య, గనగాని రమేష్, గుండు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.